క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే పర్యటన

భూదాన్‌పోచంపల్లి : మండలంలో శనివారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పర్యటించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీలోని 10వ వార్డులో మహిళా సంఘం భవనం నిర్మాణ పనులకు, లారీ యజమానుల సంఘ భవనాన్ని ఆయన ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో పోచంపల్లి పెద్ద చెరువు మినీట్యాంక్ బండ్ అభివృద్ధి పనులపై హెచ్ఎండీఏ, ఇతర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.
అడ్డగూడూరు : మండలంలో శనివారం ఎమ్మెల్యే మందుల సామేల్ పర్యటించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలెబోయిన లింగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని గట్టుసింగారం, కోటమర్తి గ్రామాల్లో హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి



వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఆలేరురూరల్ : మున్సిపాలిటీలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ కమిషనర్ లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ మున్సిపాలిటీలోని వార్డుల్లో పేరుకుపోయిన చెత్తతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీసం ఫాగింగ్ చేయడం లేదని, బ్లీచింగ్ చల్లడం లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు బందెల సుభాష్, రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

వలిగొండ : మండలకేంద్రంలో శుక్రవారం వేంకటేశ్వర తాపీ మేస్త్రీ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా మల్గ బీరప్ప, ప్రధాన కార్యదర్శిగా పోలేపాక శంకర్, ఉపాధ్యక్షుడిగా బూడిద నర్సింహ, కోశాధికారిగా పోలేపాక నర్సింహలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో శింగారం వెంకటేష్, రాడారపు మల్లేశం, ఈతాప శ్రీను, అంకిరెడ్డి దేవరాజు, నర్సింహ, మల్లేశం పాల్గొన్నారు.

పల్స్‌పోలియోను విజయవంతం చేయాలి

రామన్నపేట : ఈ నెల 3న నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ అశ్విని కుమార్ కోరారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామపంచాయతీ, బస్టాండ్, రైల్వేస్టేషన్లలో పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు విధిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు.

ప్రజలను మభ్య పెట్టేందుకే మేడిగడ్డ యాత్ర

చౌటుప్పల్ : ప్రజలను మభ్యపెట్టేందుకోసమే బీఆర్ఎస్ నేతలు మేడిగడ్డ యాత్ర చేపట్టారని డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రాజెక్టుల నిర్మాణంలోని గత ప్రభుత్వ బండారం బయటకు వస్తుండడంతో మరో కొత్త నాటకానికి తెర లేపారని విమర్శించారు. ప్రజల సొమ్మును ప్రాజెక్టుల పేరిట దోపిడీకి పాల్పడిన బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు గత ఎన్నికల్లో గుణపాఠం చెప్పిన ఇంకా బుద్ధి రాలేదన్నారు. ఎన్ని నాటకాలు ఆడి పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటు వేయరన్నారు.

ఆరోగ్య ఉపకేంద్రంలో వైద్యసేవలు ప్రారంభం

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పెద్దకందుకూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో శుక్రవారం ఎంపీపీ చీర శ్రీశైలం వైద్య సేవలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరీష్, సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి కాలే స్వామి, బీమగాని మాధవి, రాజు, నమిలె నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

వలిగొండ : మండలంలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన జై బీమ్ గ్రూప్ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి సన్మానించారు. గ్రామంలో జై బీమ్ గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు రావాలని కోరారు. కార్యక్రమంలో బాబురావు, రఘుపతి, భిక్షపతి, లింగారెడ్డి, మహేందర్ రెడ్డి, స్వామి, నరేందర్, రత్నయ్య, రమేష్, సురేష్ పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలను పరిష్కరించి నూతన పాస్ పుస్తకాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్‌లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్ షాప్ నిర్వహించారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు బోయ యాదయ్య, దొడ్డి బిక్షపతి, కొండాపురం యాదగిరి, వల్లంబట్ల శ్రీనివాసు రావు తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇళ్లలో వసతులు కరువు

- అసౌకర్యాల నడుమ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయం
- విద్యుత్ కనెక్షన్లు, తాగునీరు, అంతర్గత రోడ్లు లేక ఇబ్బందులు
- అస్తవ్యస్తంగా డ్రెయినేజీ వ్యవస్థ
- ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు



డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయం



డబుల్ ఇళ్ల మధ్య పారుతున్న మురుగు

మోటకొండూర్: ఇల్లులేని నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్లను నిర్మించి అర్హులైన లబ్ధిదారులకు అందజేసింది. కానీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాల్లో మౌలిక వసతులు కల్పించకపోవడంతో లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. మోటకొండూర్ మండల కేంద్రంలోని ఆరెగూడెం శివారులో వాగు పక్కన గత ప్రభుత్వం 40 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించి అర్హులైన లబ్ధిదారులకు గతేడాది పంపిణీ చేసింది. కానీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో కనీస మౌలిక వసతులు కరువయ్యాయి. తాగునీరు, విద్యుత్ సప్లై, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లాంటి పనులను ఎక్కడికక్కడే పెండింగ్‌లో పెట్టారు. చినుకుపడితే చాలు రోడ్డు మొత్తం బురదమయంగా దర్శనమిస్తోందని పలువురు వాపోతున్నారు. ద్విచక్రవాహనాలు సైతం వెళ్లలేని పరిస్థితి ఉందని వాపోతున్నారు.

ఇళ్లకు తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లే..

డబుల్ బెడ్ రూమ్‌లు ఆరెగూడెం శివారులోని ఊరికి దూరంగా వాగు పక్కన నిర్మించారు. ఇళ్ల సముదాయాలకు విద్యుత్ సౌకర్యం కల్పించకపోవడంతో గత్యంతం లబ్ధిదారులంతా కలిసి డబ్బులు సమీప బావుల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ల నుంచి సర్వీస్ వైర్‌ను లాగి ఇళ్లకు తాత్కాలికంగా విద్యుత్ కనెక్షన్లు ఇచ్చు కుని జీవనం సాగిస్తున్నారు.

తాగు నీటికి ఇబ్బందులు..

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం వద్ద తాగు నీటి అవసరాలకు కోసం గత ప్రభుత్వం త్రాగు మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంక్‌ను నిర్మించి తాగునీటి వసతి కల్పించింది. కానీ ప్రస్తుతం ఆ నీరు రాకపోవడంతో అక్కడి వాసులు దగ్గరిల్లోని బోర్ల వద్ద నుంచి లేదా ఆరేగూడెం, మోటకొండూర్ గ్రామాల నుంచి తెచ్చుకుని తాగే పరిస్థితి నెలకొంది.

రోడ్డు మార్గం అంతంత మాత్రమే..

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆరెగూడెం గ్రామానికి 1.5 కిలోమీటర్లు, మోటకొండూర్‌కు 4 కిలోమీటర్ల దూరంలో నిర్మించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నుంచి రోడ్డు పైకి కిలో మీటర్ పైగా మట్టి రోడ్డు ఉంది. దీంతో చిన్నపాటి వర్షం కురిసిన రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి మౌలిక వసతులు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

డ్రెయినేజీలు నిర్మించాలి



డబుల్ బెడ్ రూమ్ సముదాయంలో డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. రోడ్డు వసతి కూడా సరిగా లేకపోవడంతో రాకపోకలకు సాగించేందుకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అధికారులు స్పందించి డబుల్ ఇళ్ల సముదాయాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాం.
– బెల్లంకొండ లక్ష్మి

ఇబ్బందులు పడుతున్నాం



డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్దకు విద్యుత్ స్తంభాలు లేవు. మిషన్ భగీరథ నీళ్లు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. బోర్‌లో మోటర్ వేసుకున్నా అక్కడి వరకు వెళ్లి బకెట్ బిందలతో ఇళ్లలోకి మోసుకోవాల్సి వస్తుంది. ప్రభుత్వం స్పందించి ఇక్కడ నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాం.
– గంజి సంతోష

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

రాజాపేట : ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని రఘునాథపురం గ్రామంలో గృహజ్యోతి పథకంలో భాగంగా విద్యుత్ వినియోగదారులకు జీరో విద్యుత్ బిల్లులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి చూపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదేనన్నారు. అన్నారు. ప్రభుత్వ హామీల మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కార్పోరేట్ ఆస్పత్రులల్లో రూ. 10 లక్షలకు వైద్యం, గృహజ్యోతి, మహాలక్ష్మి ద్వారా రూ. 500లకు వంట గ్యాస్ పథకాలు అమల చేశారన్నారు. అనంతరం విద్యుత్ షాక్‌కు గురైన మహిళలను పరామర్శించి విద్యుత్ తీగలు సరిచేయాలని సంబంధిత అధికారులకు అదేశించారు. గ్రామంలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ జిల్లాస్థాయి క్రికెట్ విజేతలకు బహుమతులను అందజేశారు. వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయానికి దాతలు అందజేసిన పుస్తకాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, నాయకులు పెంటయ్య గౌడ్, యాదేష్, రమేష్, నరేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా ఆలయ వార్షికోత్సవం



పూజలు చేస్తున్న భక్తులు

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాపురం గ్రామంలో గల శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం వార్షికోత్సవాన్ని శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, హోమం నిర్వహించి అనంతరం ఆంజనేయ స్వామికి పంచామృతాలతో అభిషేకం చేసి సింధూర పూజ, వేద ఆశీర్వచనం నిర్వహించారు. మోత్కూరు ప్రదీప్ శర్మ ఆధ్వర్యంలో సందీప్ శర్మ, మణిశర్మ సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో అనంతరాంరెడ్డి, కృష్ణారెడ్డి, పద్మమ్మ, ఉపేందర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, మధు, యశ్వంతాచారి, రమేష్, కనకయ్య, శ్రీధర్ రెడ్డి, లింగయ్య, రాములు, మధుసూదన్‌రెడ్డి, గోపిరెడ్డి, రాంరెడ్డి, మధనాచారి, రాజశేఖరరెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



ఆత్మకూరు(ఎం) : గృహజ్యోతి పథకాన్ని ప్రారంభిస్తున్న ఏఈ ప్రభాకర్ రెడ్డి



బీబీనగర్ : ఉచిత విద్యుత్ బిల్లు అందజేస్తున్న విద్యుత్ అధికారులు

ఆత్మకూరు(ఎం): గృహజ్యోతి పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్‌కో ఏఈ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గృహజ్యోతి లబ్ధిదారులకు జీరో కరెంట్ బిల్లు అందచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహజ్యోతి జాబితాలో పేర్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. జాబితాలో పేర్లు రాని వారి కోసం ప్రభుత్వం కొత్తగా మార్గదర్శకాలను రూపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, నాయకులు ఎద్దు వెంకటేశ్వర్లు, కోరె మల్లేశం, లైన్‌మెన్ గొడిశాల వెంకన్న, జూనియర్ లైన్‌మెన్‌లు జన్నాయికోడె మురళి, తవిటి రాజు, వి. మత్స్యగిరి పాల్గొన్నారు.
రామన్నపేట : అర్హులందరికీ గృహజ్యోతి పథకం వర్తిస్తుందని ట్రాన్స్‌కో ఏడీఈ సీహెచ్ నరేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం గృహజ్యోతి పథకంలో భాగంగా ఉచిత విద్యుత్ వినియోగ దారులకు జీరో బిల్లులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ జోగుల నర్సింహ, సిబ్బంది ప్రభాకర్, జి.శ్రీనివాస్, ఎం.యాదగిరి, రవీందర్, బి.బాలక్రిష్ణ, ఎస్.శ్రీకాంత్ పాల్గొన్నారు.
బీబీనగర్: మండల కేంద్రంలో 200యూనిట్ల ఉచిత విద్యుత్ వినియోగదారులకు శుక్రవారం జీరో బిల్లులను విద్యుత్ అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ కృష్ణయ్య, ఏఈ మనోహర్ రెడ్డి, లైన్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, లైన్ మెన్ బాలనర్సింహ, సిబ్బంది పాల్గొన్నారు.
యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలో గృహజ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వినియోగదారులకు శుక్రవారం విద్యుత్ శాఖ అధికారులు జీరో బిల్లులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగం చేసిన లబ్ధిదారులకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు గడ్డం నవీన్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రం బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయసాధనకు కృషిచేయాలి



భూదాన్‌పోచంపల్లి : అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



మోటకొండూర్: మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : అమరవీరుల ఆశయసాధనకు కృషిచేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రిజర్వేషన్‌ల సాధనలో భాగంగా ప్రాణత్యాగం చేసిన మాదిగల అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ పాంకుంట్ల బస్వయ్య, నాయకులు కుక్క స్వామి, పోతగల్ల దానయ్య, కొమ్ము లక్ష్మణ్, ఎడ్ల లింగస్వామి, పెద్దల అశోక్, పెద్దల నాగరాజు, సిర్పంగి మహేశ్, నర్సింహ, వెంకటేశ్, ఏర్పుల రమేశ్ పాల్గొన్నారు.
భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చంద్రస్వామి, దేవేందర్, శ్రీనివాస్, నవీన్, గందమల్ల మనోజ్ కుమార్, గుమిడిల్లి రమేష్, బండారు శివశంకర్, కేశవ్ పాల్గొన్నారు.
ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో టీఎస్ ఎమ్మార్పీఎస్, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం మాదిగ అమరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ అమరవీరుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరెల్ల రమేష్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి, వస్తుపుల స్వామి, మందుల పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.
మోటకొండూర్: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం మాదిగ అమరవీరుల దినోత్సవాన్ని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ అమర వీరులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వంగపల్లి చిరంజీవి, బొట్ల శ్రీనివాస్, బొట్ల పరమేష్, వంగపల్లి నరేష్, బి మహేష్, కృష్ణ, మల్లేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కల్యాణ మహోత్సవం



తాళిబొట్టును భక్తులకు చూపిస్తున్న అర్చకుడు

భువనగిరి రూరల్ : మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలోని పూర్ణగిరి లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో శుక్రవారం స్వామివార్ల కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధాన పూజారి జోషి, పవన్‌కుమార శర్మ, మణిశర్మల ఆధ్వర్యంలో గణపతి పూజ స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. వేద పండితుల మధ్య స్వామివారికి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన మండలి చెర్మన్ గుత్త సుఖేందర్‌రెడ్డి, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్‌లు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుత్త అమిత్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్ణగిరి దేవాలయ ట్రస్ట్ అధ్యక్షుడు అతికం లక్ష్మీనారాయణ గౌడ్, ఎంపీపీ నరాల నిర్మల, జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, ఆలయ ఉపాసకులు బత్తిని రాములు గౌడ్, జక్క రాఘవేందర్‌రెడ్డి, బబ్బూరి రమేష్ గౌడ్, పబ్బతి రాములు, కొండాపురం లక్ష్మి, సుర్పంగ శ్యామల, విజయ్ కుమార్ గౌడ్, జిట్టా చంద్రారెడ్డి, పబ్బతి జంగయ్య వంశిరాజ్, కంబాలపల్లి మంగమ్మ పాల్గొన్నారు.

ప్యాడ్లు, పెన్నుల పంపిణీ

భువనగిరి రూరల్ : మండలంలోని వీరవెల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకుడు శోకం రాజశేఖర్ కుమార్తె సంయుక్త జన్మదినం సందర్భంగా శుక్రవారం ఎస్టీ అగస్టిన్ పాఠశాలకు చెందిన తొమ్మిది, పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిస్టర్‌లిస్సి పాల్గొన్నారు.
సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహస్ర వేదిక్ సేవా సమితి ఆధ్వర్యంలో గంజి నర్సింహరావు సహకారంతో శుక్రవారం పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాచప్ప సమితి వ్యవస్థాపకులు కల్లెట్ల అరుణ్‌సాగర్, శివనందసాగర్, వెంకటేష్, మహేందర్ తదితరలున్నారు.

బండి సంజయ్‌కు సన్మానం

భువనగిరి : పట్టణంలోని బైపాస్ రోడ్డు వెంట కరీంనగర్‌కు వెళ్తున్న ఎంపీ బండి సంజయ్‌ను శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో శ్యాంసుందర్‌రెడ్డి, చందా మహేందర్ గుప్తా, పద్మయ్య,మణికంఠగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొప్పుల యాదిరెడ్డికి..

వలిగొండ : బీజేపీ జిల్లా సెక్రెటరీగా నియమితులైన మండలంలోని వర్కట్‌పల్లికి చెందిన కొప్పుల యాదిరెడ్డిని శుక్రవారం బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో రాచకొండ కృష్ణ, దంతూరి సత్తయ్య ,కణతాల అశోక్ రెడ్డి , మచ్చగిరి,రాములు, శ్రీనివాస్, వెంకటేశం, సంతోష్ పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే పనులు ఆలస్యం

భువనగిరిటౌన్ : అధికారుల నిర్లక్ష్యంతోనే మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు, 26వ వార్డులో జరగాల్సిన అభివృద్ధి పనులు ఆలస్యమవుతున్నాయని పీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆ వార్డు కౌన్సిలర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ అన్నారు. హౌసింగ్ బోర్డ్ లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు మాటూరు బాలేశ్వర్, జిట్టా యాదిరెడ్డి, బలరాం రెడ్డి, రత్న రాజశేఖర్, శేఖర్ పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

రామన్నపేట : రామన్నపేటలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను శుక్రవారం ఆర్ అండ్ బీ ఈఈ శంకరయ్య పరిశీలించారు. సుభాష్ సెంటర్ నుంచి దిగువకు ఇరువైపుల నిర్మించ తలపెట్టిన డ్రైన్, కల్వర్టుల నిర్మాణానికి అవసరమైన కొలతలను సేకరించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని స్థానిక వ్యాపారులు అధికారులను కోరారు. ఆయనవెంట డీఈ షహనాజ్, ఏఈఈ రాజశేఖర్‌రెడ్డి ఉన్నారు.

భూములు ఆక్రమిస్తే చర్యలు

భువనగిరిటౌన్ : వక్ఫ్‌బోర్డు భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవని వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ హాయ్యమ్ ఖాన్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని వక్ఫ్‌బోర్డు భూములను ఆయన పరిశీలన చేశారు. వక్ఫ్‌బోర్డు భూములు కొనుగోలు చేసిన అమ్మకాలు చేసిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బంగారు లక్ష్మణ్‌కు నివాళి



లక్ష్మణ్ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : పట్టణ కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో శుక్రవారం ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బీజేపీ మాజీ జాతీయ అధ్యక్షుడు బంగారు లక్ష్మణ్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఉమాశంకర్‌రావు, పార్టీ జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, లక్ష్మీనారాయణగౌడ్, నీలం రమేష్, బలరాం, జనగాం నర్సింహ చారి, బలరాం, భాస్కర్, మాధురి, మల్లీక, మంగు నర్సింహ, నరేష్ పాల్గొన్నారు.

మొక్కలు ఎండిపోకుండా చూడాలి



ఉపాధిహామీ పనులు పరిశీలిస్తున్న అదనపు డీఆర్‌డీఓ సురేష్

భువనగిరి రూరల్ : మొక్కలు ఎండిపోకుండా చూడాలని అడిషనల్ డీఆర్‌డీఓ సురేష్, భువనగిరి ఎంపీడీఓ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని అనాజీపురం, నందనం గ్రామాల్లో ఉపాధిహామి పథకం పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీఓ బాలస్వామి, పంచాయతీ కార్యదర్శులు బట్టు స్వాతి, ఇంచార్జ్ కార్యదర్శి పద్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెంది గట్టు చందు(23) గురువారం మృతి చెందాడు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించి బీర్ల ఫౌండేషన్ సహకారంతో రూ. 5వేలను అందజేశారు. అదేవిధంగా ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి రూ. 5వేలు, ఏనుగు వెంకటనారాయణరెడ్డి రూ. 5వేలను బాధిత కుటుంబానికి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, యాస లక్ష్మారెడ్డి, బీసు చందర్ గౌడ్, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పోతగాని మల్లేశం గౌడ్, నాతి రాజు పాల్గొన్నారు.
మండలంలోని కూరెల్లలో రైతు సేవా ప్రాథమిక సహకార సంఘం సభ్యురాలు వడ్డెబోయిన లక్ష్మమ్మ (83) అనారోగ్యంతో మృతి చెందింది. సహకార బ్యాంక్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి శుక్రవారం బ్యాంక్ తరుపున రూ. 10వేలను మృతురాలి కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బాషబోయిన పాపయ్య, లక్ష్మారెడ్డి, అనంతరెడ్డి, సత్యనారాయణ, సీఈఓ యాస కిరణ్ తదితరులు పాల్గొన్నారు.
చౌటుప్పల్ : పట్టణ కేంద్రానికి చెందిన మున్ననూర్ హేమంత్‌కుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. శుక్రవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రూ. 60వేల ఆర్థికసాయాన్ని అందజేశా రు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్, నీల సత్యనారాయణ, రమేష్, కేథర్నాద్, ప్రశాంత్, శోభన్‌బాబు, భాస్కర్, ఓంనారాయణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పథకాలను ప్రజలకు చేరవేయాలి

భువనగిరిటౌన్ : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేవిధంగా మెప్మా ఆర్‌పీలు కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం మెప్మా ఆర్‌పీలు మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లను సన్మానించారు.

విద్యార్థులకు పండ్లు అందజేత

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న పదవ తరగతి విద్యార్థులకు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పర్నె శివారెడ్డి శుక్రవారం పండ్లు, స్నాక్స్ అందజేశారు. వార్షిక పరీక్షలు పూర్తయ్యే వరకు విద్యార్థులకు పండ్లు, స్నాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రజిత, లింగస్వామి, అంజి, గణేష్, శివారెడ్డి, శేఖర్, రంజిత్ తదతరులు పాల్గొన్నారు.

వైభవంగా మహా పడిపూజ

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని జనగాం గ్రామంలోని ప్రాచీన శివాలయంలో శ్రీశ్రీశ్రీ శంకరానందాస్వామిజీ సమక్షంలో శివ మాలదారులు మహా పడి పూజను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో దోనూరి వెంకట్‌రెడ్డి, మంచాల గాలయ్య, కొండూరి శేఖర్, ఏర్పుల జంగయ్య, కొండూరి గిరి, లింగస్వామి పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ నరాల నిర్మల

భువనగిరి రూరల్ : మండలంలోని బస్వాపురం గ్రామంలో ఎన్ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు శుక్రవారం ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేశం, కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు మచ్చ నర్సింహ గౌడ్, మాజీ సర్పంచ్ ఉడుత సత్యనారాయణ, రాసాల నర్సింహ, మోత్కుపల్లి యాదగిరి, బీపీఎం సత్యనారాయణ, గాంద్ర నర్సింహ, మచ్చ మధు, శ్రీశైలం, రాంపల్లి నరేష్, ఉడుత నరేష్, నరాల బాలయ్య, బొజ్జ వెంకటేశం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో లింగ వివక్షను నిర్మూలించాలి



గుండాల : మాట్లాడుతున్న సీడీపీఓ జోత్స్న



ఆత్మకూరు(ఎం) : ఆడ పిల్లలతల్లులకు చీరలు, ఫ్రాక్‌లు అందజేస్తున్న ఐసీడీఎస్ అధికారులు

గుండాల : సమాజంలో లింగ వివక్షను నిర్మూలించి ఆడ పిల్లలను ఎదగనివ్వాలని ఐసీడీఎస్ మోత్కూరు ప్రాజెక్టు అధికారి జ్యోత్స్న అన్నారు. మండలంలోని మరిపడిగ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గర్భిణుకు, బాలింతలకు లింగ వివక్ష, ఆడ పిల్లల చట్టాలపై అవగాహన కల్పించారు. టోల్ ఫ్రీ నంబర్‌తో పాటు పిల్లలను దత్తత తీసుకునే విషయాలపై వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ యాకుపాషాభేగం, అంగన్‌వాడి టీచర్లు కళమ్మ, స్వరూప, ఆశాలు, గర్భిణులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

ఆత్మకూరు(ఎం): మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మోత్కూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. లింగ వివక్షపై అవగాహన కల్పించారు. అనంతరం ఆడ పిల్లలకు జన్మనిచ్చిన తల్లులకు చీరలను, ఫ్రాక్‌లను అందచేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ధనమ్మ, జానకమ్మ, సక్కుబాయి పాల్గొన్నారు.

మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

మోత్కూరు : పంచాయతీల్లో మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పాలడుగు గ్రామంలో పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కారోబార్ మర్రిపల్లి కృష్ణ, కొంపల్లి మురళి, కొంపల్లి సోమయ్య, కొంపల్లి రాజేశ్వరి, కొంపల్లి అంజయ్య పాల్గొన్నారు.